80 శాతం అంగవైకల్యం ఉన్నా గత ప్రభుత్వం

పింఛన్ ఎందుకు ఇవ్వలేదు?

- ఈ ప్రభుత్వంలోనైనా పింఛన్ మంజూరు చేయాలి

- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్

2లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

మంగళవారం 10 సెప్టెంబరు 2024

గ్రామీణ ప్రాంతాల మౌలిక వసతులకు ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లాలో గ్రామీణ ప్రాంతాలకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేకతలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన కలిసిన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో సదస్సు నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగా వచ్చిన ప్రతిపాదనల మేరకు గ్రామాలకు కనీస సదుపాయాలు కల్పన దిశగా చర్యలు చేపట్టామన్నారు. జిల్లా వ్యాప్తంగా రూ.65 కోట్లతో గ్రామీణ ప్రాంతాలకు సిసి రోడ్లు వేయాలని నిర్ణయించామని, అలాగే పాడి పరిశ్రమకు నిర్దేశించిన గోశాలలకు రూ.25 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. మాజీ ఎంపీ రెడ్డప్ప కు సంబంధించి తొమ్మిది కోట్లు, ప్రస్తుత చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు చెందిన ఎంపీ నిధులు రూ.35 లక్షలతో పలు పనులకు ప్రతిపాదనలు అందాయని తెలిపారు. జిల్లాలో కుప్పం, చిత్తూరు కేంద్రాల్లో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. అలాగే కృషి విజ్ఞాన కేంద్రంతో పాటు వీకోట వద్ద 8 కోట్లకు నిర్మించనున్న కోల్డ్ స్టోరేజ్ సైతం ప్రభుత్వం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ నెల 15 నుంచి 23వ తేదీ వరకు రెవిన్యూ డివిజన్ కేంద్రాల్లో విభిన్న ప్రతిభావంతులకు మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించినట్లు చెప్పారు. ఉద్యోగుల బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు

ఆరోగ్యానికి ఎంతో మేలు

- జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్

- జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రకృతి వ్యవసాయానికి, వాటి ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ ఉందని, సదరు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు, పండ్లు, ఆకు కూరలు మన ఆరోగ్యానికి ఎంతో మంచివని, వాటిని ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ ఆవరణ నందు ఏర్పాటుచేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇక నుండి ప్రతి సోమవారం కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసే ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన ఉత్పత్తుల అమ్మకాలను జిల్లాలోని నలుమూలల నుండి ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారులు, అధికారులు సదరు ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కాయగూరలను, ఆకుకూరలను, పండ్లను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచి ఆరోగ్యకరమైన పద్ధతులలో పండించిన సదరు ఉత్పత్తులను ప్రోత్సహించాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంలో హానికారక క్రిమిసంహారక మందులు వాడకుండా సేంద్రియ ఎరువులతో సాంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఉత్పత్తులు పండిస్తారు. వాటిని మనం వాడడం ద్వారా మన ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తాయని తెలిపారు. అలాగే మనం సదరు ప్రకృతి వ్యవసాయ రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు పలువురు అధికారులు సదురు కాయగూరలను ఆకుకూరలను కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు, జిల్లా జడ్పీఎన్ఎఫ్ డిపిఎం షణ్ముగం, ఏపీఎంఐపి పిడి సతీష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భళా 'బాస్'

- పోలీసుల్లో క్రమశిక్షణ ఉల్లంఘనలపై ఉక్కుపాదం
- ఖాకీల్లోని అక్రమార్కుల్లో వణుకు
- సొంతశాఖపై ఎస్పి పంజా
- జిల్లా వ్యాప్తంగా ప్రక్షాళన షురూ..
- యర్రావారిపాళ్యం స్టేషన్ లో ఇద్దరు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు
- ఎస్ఐ ఎర్రుస్వామికి ఛార్జ్ మెమో
- స్మగ్లర్ కుటుంబీకుల వద్ద దౌర్జన్యంగా సొమ్ము లాక్కున్నందుకే
- జిల్లా పోలీస్ బాస్ చర్యలపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

2లో

గంగ నీరు వచ్చేనా.. మెట్టభూములను సాగులోకి తెచ్చేనా...

- నత్తేనయంగా ఆగిన తెలుగు గంగ పనులు
- దెబ్బతిన్న కాంక్రీటు పనులు
- ముళ్లపొదలతో కమ్ముకుని ఉన్న కాలువలు
- 2014 నుంచి సాగుతున్న 14ఆర్ గంగ కాలువ పనులు

2లో

పింఛన్ ఎందుకు ఇవ్వలేదు?

విశాలాంధ్ర-తిరుపతి: గత ప్రభుత్వం అందరికీ పెన్షన్లు ఇచ్చామని డాబాలు కొట్టుకోవడమే తప్ప 80 శాతం కలిగిన పూజా అనే బాలికకు ఎందుకు పింఛన్ ఇవ్వలేదో మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య డిమాండ్ చేశారు. సోమవారం తిరుపతి మునిపల్ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి కి అర్హత కలిగిన పూజా కు ఫించన్ ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ తిరుపతి 3వ డివిజన్ పరిధిలో ఉన్న ప్రగతి నగర్ కాలనీ లో ఉన్న నందిని కుమార్తె పూజ కు 80 శాతం అంగవైకల్యం ఉన్న కూడా వైసీపీ కక్ష్య సాధింపులో భాగంగానే ఫించన్ మంజూరు చేయకుండా నిలిపేశారని బాలిక తల్లిదండ్రులు వాపోయారని ఇది చాలా అప్రజాస్వామిక చర్య అని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయంలా కాకుండా ఈ ప్రభుత్వమైనా 80 శాతం అంగవైకల్యం కలిగిన పూజా కు ఫించన్ ఇస్తే పాపకు కనీసం మందులు ఖర్చులకు ఉపయోగ పడుతుందని ఆయన అన్నారు. ఈ పాప కు ఫించన్ మంజూరు చేయకపోతే ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి స్పందిస్తూ అప్పుడు ఏం జరిగిందో తెలియదు కానీ ఈ అమ్మాయికి సదరన్ ద్వారా 80 శాతం అంగవైకల్యం ఉంది గనుక తప్పకుండా ఫించన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

సీసీ కెమెరాలుతో నేరనియంత్రణ సాధ్యం

విశాలాంధ్ర-కుప్పం: నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని, నేరాలను కట్టడి చేయవచ్చని అర్బన్ సీఐ జీటీ నాయుడు అన్నారు. సోమవారం నాడు కుప్పం పట్టణంలో మర్చంట్ అసోసియేషన్ మరియు ఆర్ఎస్ పెట్ వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ.. నేరాల నియంత్రణ, శాంతి భద్రతలు కాపాడేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. పట్టణంలోని దుకాణదారులు, ప్రజలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అదుపు చేయవచ్చని, దొంగతనాలు నివారించేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. రోడ్డు ప్రమాదాలు, దొంగతనాలు తదితర ఘటనలు జరిగిన పరిస్థితుల్లో సీసీ కెమెరాల ద్వారా వారిని గుర్తించి పట్టుకోవడానికి పోలీసులకు మూడో నేత్రంగా ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జిమ్ దాము, జాకీర్, సోమశేఖర్, టిడిపి నేతలు ఆర్ఆర్ రవి మంజునాథ్ ఉమాపతి జాలు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కల్లా అన్నదానం గొప్పది

ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక బైరాగి పట్టడం లో సోమవారం వినాయక విగ్రహం వద్ద 15వ డివిజన్ లో విశ్రాంతి ఉద్యో గి డిప్యూటీఈవో. సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదన్నారు. సంపాదించిన దానిలో ఎంతో కొంత వివిధ సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తే అందులో ఉన్న తృప్తి ఎందులోనూ ఉండదన్నారు. ప్రతి ఒక్కరు సేవ దుప్పదం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు. నరసింహ యాదవ్, మాజీ ఎమ్మెల్యే, సుగుణమ్మ,రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి.శ్రీధర్ వర్మ, నగర కార్యదర్శి మహేష్ యాదవ్, విశ్రాంతి డిప్యూటీ ఈవో సత్యనారాయణ రాజు, విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

భళా 'బాస్'

విశాలాంధ్ర-ఎర్రావారిపాళ్యం: సార్వత్రిక ఎన్నికల అనంతరం జిల్లాలో అల్లర్లు, ఆందోళన కర పరిస్థితులు నెలకొన్నాయి. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విధివిధానాలు, ప్రక్షాళన దిశగా అడుగులేస్తోంది. ఇదిలా ఉండగా గతంలో సిఎం చంద్రబాబు వద్ద సెక్యూరిటీ ఆఫీసర్గా పనిచేసిన అనుభవం ఉన్న ఎస్పి సుబ్బారాయుడుని తెలంగాణ కేడర్ నుంచి చంద్రబాబు ప్రత్యేకించి ఏపీ కేడర్ కు పిలిపించారు. అందులోనూ సీఎం సొంత జిల్లా తిరుపతి ఎస్పిగా సుబ్బారాయుడును నియమించారు. సాధారణంగా జిల్లాకు వచ్చి బాధ్యతలు చేపట్టే ముందు ప్రతి అధికారి తిరుమల శ్రీవారి దర్శనం వెళ్ళి రెండు, మూడు రోజుల తరువాత పోలీస్ స్టేషన్ విజిట్ కి వెళ్లే వారు. కానీ తిరుపతి బాస్ మాత్రం అటు బాధ్యతలు చేపట్టారో లేదో నేరుగా చంద్రగిరి పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. అక్కడి సిఐ రామయ్య నుంచి పరిస్థితులను ఆరాదీయడం ఎస్పి వచ్చిన తొలినాళ్లలో ఆశ్చర్యపోవడం అందరి వంతైంది. తిరుమలకు కాకుండా పోలీస్ స్టేషన్ విజిట్ కి ఎందుకు వచ్చినట్టు అని సొంత శాఖలోనూ చర్చ సాగింది. సాధారణంగా జిల్లాకు కొత్త వచ్చిన ఆఫీసర్ కి కార్యాలయంలో ఉన్న అధికారులు గైడ్ చేస్తుంటారంట. కానీ జిల్లా పోలీస్ బాస్ కి మాత్రం చెప్పింది వింటారంతే.. తాను అనుకున్నదే చేస్తారని బహుశా అప్పట్లో సొంతశాఖకే తెలియదుగా. పోస్టింగ్ విషయంలోనూ, తన పరిధికి వచ్చిన, తన పరిశీలనకొచ్చిన ఏ విషయంలోనైనా తదుపరి పరిష్కారం చర్యలు ఉంటాయని బహుశా తెలంగాణ పోలీస్ లకు తప్ప ఏపికి పోలీస్ లకు తెలియదుగా మరి. పైగా ఎస్పి సుబ్బారాయుడు నేరుగా సీఎం మనిషి అనే పేరుంది. బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే శాంతిభద్రతలు కాపాడుతూనే, ఓ వైపున ఎర్రస్మగ్లింగ్ ని కట్టడి చేస్తున్నారు. ఊహించని, అనుకోని నేరాలు, అఘాయత్యాలు, చోరీలు జిల్లా వ్యాప్తంగా కలవరపెడుతున్న నేపథ్యంలో నేరుగా సంఘటనా స్థలాని బాస్ వచ్చేస్తుండడం స్థానికి పోలీసుల్లో ఒకింత బెరుకు మొదలైంది. ఆ విషయాలు అటుంచితే సొంత శాఖలో అవినీతి, అక్రమాలకు పాల్పడి, క్రమశిక్షణా రహితంగ విధుల్లో ఉంటున్న పోలీసులపై చర్యలు తీసుకుంటున్నారు. ఇదంతా రోజు వారీగా గమనిస్తున్న సాధారణ ప్రజానీకం బాస్ సేవలు భళా అంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఖాకీలకు పట్టిన మరకలు వదిలించడానికి ఎట్టకేలకు సరైన సింగం జిల్లాకు వచ్చిందటూ గ్రామాల్లో పరిపరి విధాలుగా చర్చించుకుంటున్నారు. సొంత శాఖపై పంజా విసిరి ప్రక్షాళన చేపట్టడం సాహసోపేతమైనని, ప్రతి విషయంలోనూ బాస్ చొరవ తీసుకొని పరిష్కరించడం పట్ల పోలీసింగ్ పై ప్రజల్లోనూ ఒకింత నమ్మకం పెరుగుతున్నదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. తాజాగా ఇద్దరు కానిస్టేబుళ్లపై వేటు.. ఎర్రావారిపాళ్యం పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ అవినీతికి పాల్పడ్డ ఇద్దరు కానిస్టేబుళ్ళపై ఎస్పి సస్పెన్షన్ వేటు వేశారు. ఎర్రావారిపాళ్యం ఎస్ఐ ఎర్రస్వామికి ఛార్జ్ మెమో జారీ చేశారు. కాగా కానిస్టేబుళ్లు గురప్ప, దేవేంద్రనాయక్ లు ఇటీవల శ్రీగంధం కేసుకు సంబంధించి ఓ స్మగ్లర్ కుటుంబ సభ్యులను బెదిరించారు. దౌర్జన్యం చేసి వారి వద్ద రూ.29వేల రూపాయలు లాక్కున్నారని బాధిత కుటుంబ సభ్యులు మీడియా ఎదుట మొరపెట్టుకున్నారు. తన కుమారుడు కువైట్ వెళ్లేందుకు దాచుకున్న సొమ్మును పోలీసులు తీసుకున్నారని బయటచెబితే మరో కేసు పెడతామని విలేకరుల ఎదుట కన్నీరు పెట్టుకున్నారు. ఈ విషయంగా పలు వార్తా ప్రతిల్లో కానిస్టేబుళ్ల వ్యవహారం ప్రచురితమైంది. దీంతో స్పెషల్ బ్రాంచి పోలీసుల నుంచి విషయాలను ఆరాదీసిన ఎస్పి కానిస్టేబుళ్లను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇది వరకే బోడేవాండ్లపల్లి వద్ద అర్ధరాత్రి ఓ వ్యక్తిపై ఎస్ఐ, కానిస్టేబుళ్లు కలిసి చితకబాధారన్న అభియోగం అప్పటికే ఎస్పి పరిశీలనలో ఉంది. ఈ మేరకు క్రమశిక్షణా చర్యలు ఉల్లంఘించిన ఎస్ఐ ఎర్రు స్వామికి ఛార్జ్ మెమో జారీ చేయగా కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటు వేశారు.

జ్ఞాన సిద్ధి వినాయక స్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన సిద్ది వినాయక స్వామి వారిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్‌తో కలిసి దర్శించుకున్నారు. పట్టణంలోని గాంధీవీధి నందు వెలసియున్న జ్ఞాన సిద్ది వినాయక స్వామి వారి ఉత్సవాలలో భాగంగా శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కుమార్‌లు ముఖ్య అతిథులుగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు అనంతరం స్వామి వారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు. గాంధీ వీధి వాస్తవ్యులైన మైనంపాటి దయాకర్ దంపతులు ఒక లక్ష రూపాయలు విలువచేసే వెండి ఆభరణాలు తయారుచేసి వినాయక స్వామివారికి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేతులమీదుగా అందించారు. అనంతరం చిన్నపిల్లల నృత్య ప్రదర్శన స్థానికులను విశేషంగా ఆకర్షించింది. అనంతరం పిల్లలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, జ్ఞాన సిద్ధి వినాయక స్వామి నిర్వహకులు కిషోర్ మధు, కుప్పయ్య, వరదరాజులు, మహేష్, వివేక్ ఎంపి సీను, రాకేష్ నవీన్, మైనంపాటి సుధ, తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జనాలను నేరుగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-వి.కోట: మండల కేంద్రంలో సోమవారం జరిగిన వినాయక విగ్రహాల నిమజ్జనం కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ మణికంత చందోల్ నేరుగా పరిశీలించారు. సోమవారం సాయంత్రం స్థానిక పట్రపల్లి చెరువు వద్దకు చేరుకున్న ఆయన నిమజ్జనాల కార్యక్రమాన్ని స్వయంగా పరిశీలించారు. సందర్భంగా పట్రపల్లి చెరువు వద్ద నిమజ్జనాలు చేసేందుకు భక్తుల కోసం ఏర్పాటు చేసిన వసతులను సర్పంచ్ లక్ష్మమ్మ, ఆయన తనయుడు పి.ఎన్.నాగరాజు ఎస్పీ కి తెలియజేశారు. కార్యక్రమంలో డిఎస్పీ ప్రభాకర్ రెడ్డి స్థానిక అర్బన్ సిఐ సోమశేఖర్ రెడ్డి తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

గంగ నీరు వచ్చేనా...

విశాలాంధ్ర-దొరవారిసత్రం: ఏ పల్లె ప్రాంతంలో కూడా సెంటు భూమి సాగునీరు లేకుండా ఎండ కూడదని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన తెలుగు గంగ కాలువ పథకం నత్తేనయంగా ఆగిపోయింది. ప్రభుత్వం తీరప్రాంత గ్రామాలలో ఉన్న చెరువుల్లోకి సాగు నీరు తీసుకుని రావాలనే కల కలగానే మిగిలింది. మెట్టప్రాంత్రాలలో ఉన్న భూములలో నేటికి కూడా పంటలకు సాగు నీరు అందక పంటలు పండడం లేదు. ప్రభుత్వాలు మారినా రైతుల కష్టాలు మాత్రం మారడం లేదు. సాగునీరు పంటకు పూర్తి స్థాయిలో అందకపోవడం వేలాది ఎకరాలకు చివరి దశలో సాగు నీరు అందక పంటలు ఎండుతున్నాయి. మరోవైపు మెట్ట ప్రాంతాలలో ఉన్న రైతులు పంటలు వేయక పొలాలను బీడుగానే వదిలేస్తున్నారు.

తిరుపతి జిల్లా దొరవారిసత్రం, సూళ్లూరుపేట మండలాల పరిధిలో 22 కిలోమీటర్ల మేర పొడవున్నా తెలుగు గంగ 14ఆర్ మేజర్ కాలువ నిర్మాణం పనులు 2014 నుండి నత్తనడకన సాగుతునే ఉన్నాయి. కాలువ పూర్తి చేయడానికి కోట్ల రూపాయల నిధులు ప్రభుత్వం మంజూరు చేసి టెండర్లు ఇచ్చారు పనులు ప్రారంభించారు. కానీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లు ఈ తెలుగు గంగకాలువ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. తెలుగు గంగ 14ఆర్ మేజర్ కాలువ దొరవారిసత్రం, సూళ్లూరుపేట మండలాల్లో పూర్తయితే సాగు నీరు పుష్కలంగా అందుతాయి. కాలువ నిర్మాణానికి శ్రీకారం చుట్టి 10 ఏళ్లు కావస్తున్నా పనులు పూర్తి కాకపోవడంతో గంగ నీరు మెట్ట ప్రాంతం రైతులకు కలగానే మిగిలింది. 14ఆర్ మేజర్ కాలువ నెలబల్లి గ్రామ సమీపంలో తెలుగు గంగ 7వ బ్రాంచ్ కాలువ నుంచి మొదలై నెలబల్లి గ్రామ పరిధిలోని పంట పొలాల మీదుగా నెల్లూరుపల్లి, మైలాంగం, నేలపట్టు, అనేపూడి, కల్లూరు కండ్రిగ, శ్రీధనమల్లి, గ్రామాల మీదుగా సూళ్లూరుపేట మండలంలోని ఆబాక గ్రామ చెరువు వరకు చేరుతాయి.

సప్లయ్ కాలువ అంతే గతి..

14ఆర్ మేజర్ బ్రాంచ్ కాలువకు ప్రతి గ్రామానికి వెళ్లడానికి ఏర్పాటు చేసిన సప్లయ్ కాలువల నిర్మాణాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసి తవ్వకాలు చేశారు. అప్పట్లో రిజర్వాయర్లకు ఫారెస్టు అనుమతులు లేవని ఆపేశారు. ఆ తరువాత అనుమతులు వచ్చినా పనులను ప్రారంభం చేయలేదని పలువురు రైతులు ఆందోళన చేస్తున్నారు. సుమారు 40 చెరువుల్లో ఆశించిన స్థాయిలో నీరు లేకపోవడంతో వేలాది ఎకరాలు పంటలు వేయకుండానే బీడు భూములుగా రైతులు వదిలేస్తున్నారు.

దెబ్బతిన్న కాలువలు, కాంక్రిట్ నిర్మాణ పనులు

మండలంలోని మైలాంగం, అనేపూడి, పొలిరెడ్డి పాళెం, సూరపు అగ్రహారం, అక్కరపాక, కల్లూరు తదితర గ్రామాల్లో చెరువులకు వెళ్లే సప్లయ్ కాలువలను ముళ్లచెట్లు కమ్మేశాయి. 14ఆర్ మేజర్ కాలువ ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియదు. కానీ ఈ కాలువ నుంచి గ్రామాల్లోకి వెళ్లే సప్లయ్ చానల్స్ అక్కడక్కడా పూర్తిగా పూడిపోయాయి. దీనికితోడు అప్పట్లో కాలువ పనులకు ఏర్పాట్లు చేసిన పలు రకాల కాంక్రిట్ పనులు కూడా అక్కడక్కడా పూర్తిగా దెబ్బతిన్నాయని ఆయా గ్రామాల్లోని రైతులు ఆందోళన చేస్తున్నారు.

టెండర్లు పిలువగానే పనులకు శ్రీకారం

- తెలుగు గంగ ఇఇ రాధకృష్ణమూర్తి

ఈ విషయంపై తెలుగు గంగ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధాకృష్ణమూర్తిని 'విశాలాంధ్ర' వివరణ కోరగా 14ఆర్ మేజర్ కాలువ పనులు ప్రభుత్వాలు మారడంతో పనులు రద్దయ్యాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రస్తుతం తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేయడానికి పనులు నివేదిక తయారు చేస్తున్నాము. ప్రస్తుతం 7 కిలోమీటర్లు వరకు అక్కడ ఆగి ఉన్న తెలుగు గంగ కాలువ పనులు చేయడానికి సిద్ధం చేశాం. ప్రభుత్వం టెండర్లు పిలవగానే పనులకు శ్రీకారం చుట్టి పనులు పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందిస్తాం.

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేర్ పట్టణమునందు రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటీ పరీక్షలు నిర్వహించినట్లు ఆ సంఘం పలమనేరు శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రత్నారెడ్డి, గురుమూర్తి శెట్టి తెలిపారు. మదనపల్లి పట్టణానికి చెందిన డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్యుల బృందం సహకారంతో డాక్టర్ వంశీధర్ రెడ్డి, ఇమ్మానియేల్ రాజు, శేఖర్, షేక్ కుల్ సుమ్, కలిసి కుమారు 80 మంది పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు సోమవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి తగు సలహాలు, సూచనలు అందజేశారు.ఆపరేషన్కు అర్హులైన వారికి తమ ఆసుపత్రిలోనే ఉచితంగా ఆపరేషన్ చేస్తామని తెలిపారన్నారు. అదేవిధంగా ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న పట్టణ ఐసిఐసిఐ బ్యాంక్ మేనేజర్ ఆనంద్ శిబిరానికి ఇబ్బందితో హాజరై బ్యాంకు ద్వారా సీనియర్ సిటిజెన్లకు అందించే ప్రత్యేకమైన వడ్డీ రేట్లు, పిల్లల ఉన్నత చదువులు, విదేశ చదువులు కోసం తక్కువ వడ్డీతో రుణ సౌకర్యం కల్పిస్తామని వివరంగా తెలియజేశారు అన్నారు. తమ బ్యాంకులో జీరో బ్యాలెన్స్ తో సేవింగ్ ఖాతాను ప్రారంభిస్తామన్నారు. బ్యాంకు ద్వారా అందించే వివిధ రకాల సౌకర్యాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ రెడ్డి, శేఖర్, సిద్ద మనోహర్, పాపయ్య, పురుషోత్తం, కస్తూరి, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-యర్రావారిపాళ్యం: "మీకు తెలుసా" హెచ్ఐవి అవగాహన కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెరుకు వారి పల్లి పంచాయతీ సచివాలయంలో కోర్ సంస్థ ఎన్జీవో వాళ్ళ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కోర్ సంస్థ ప్రతినిధి తులసి మాట్లాడుతూ హెచ్ఐవి ఎలా వస్తుంది, హెచ్ఐవి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి'కండోమ్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ హెచ్ఐవి ఉన్న తల్లి నుంచి బిడ్డకి హెచ్ఐవి రాకుండా చేయవచ్చని అందుకు మెడిసిన్స్ ఉన్నాయని అన్నారు. తల్లి గర్భం దాల్చినప్పటి నుండి వైద్యుడి సలహా మేరకు ట్రీట్మెంట్ చేయించుకోవడం ద్వారా హెచ్ఐవి బిడ్డకు రాదు. కోర్ సంస్థ వారు ప్రతి గ్రామాలలోనూ, ప్రతి మండలాలలోనూ హెచ్ఐవి పైన అవగాహన కల్పిస్తున్నారు, వారి సేవలు హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ జి (గ్రూపు సభ్యులు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కళ్యాణ్, ఎం ఎల్ హెచ్ పి, మహిళా పోలీస్, ఆశా వర్కర్లు, సి సి చంద్రకళ, సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎం, కోర్ సంస్థ ప్రతినిధి తులసి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

నాగమల్లి దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో గణపతి హోమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని కొండమిట్టలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 23వ వార్డు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం గణపతి హోమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా మెంబర్ పోతుగుంట రాజకుమార్ తిరుమల కంకణాలు అందజేశారు. వినాయక స్వామికి పూజలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, మాజీ వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ చెంచయ్య నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, ప్రభాకర్ నాయుడు, వజ్రం కిషోర్, వినయ్, కిట్టు, జైకృష్ణ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గర్భవతులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యశాలల్లోనే గర్భవతులకు మెరుగైన సేవలు వైద్యులు అందిస్తున్నారని డాక్టర్ దివాకర్ గర్భవతులకు తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భవతులకు వైద్య పరీక్షలు చేశారు అనంతరం గర్భవతులు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దివాకర్ మాట్లాడుతూ ప్రతి నెల 9, 10, తారీకులలో జరిగేటటువంటి పిఎంఎస్ఎంఎ (గర్భవతులకు పరీక్షలు) కార్యక్రమము ద్వారా గర్భవతులకు సేవలు అందిస్తున్నామన్నారు, ప్రతి నెల గర్భవతులు వైద్యం చేసుకుని ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలన్నారు, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మించే విధంగా సేవలందిస్తున్నామన్నారు, కచ్చితంగా ప్రతి గర్భవతి రక్త పరీక్షలు చేసుకోవాలని తెలిపారు, అనంతరం ఆరోగ్య అధికారి డి.యన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భవతులకు ప్రాథమిక పరీక్షలు మరియు రక్త పరీక్షలు నిర్వహించి, ధనుర్వాతాపు వ్యాక్సిన్ మరియు ఐరన్ టాబ్లెట్స్ మల్టి విటమిన్ టాబ్లెట్స్ క్యాల్షియం టాబ్లెట్స్ అందిస్తారు, ఆరోగ్య సలహాలు ఇవ్వడమైనది. ప్రతి గర్భవతి కూడా గర్భస్థ సమయంలో 180 ఐరన్, కాల్షియం మరియు మల్టీ విటమిన్ మాత్రలు తప్పనిసరిగా వాడాలన్నారు, రక్త పరీక్షల ద్వారా హిమోగ్లోబిన్ శాతాన్ని బట్టి ఐరన్ మాత్రలు శుక్రజ్ ఇంజక్షన్లు, రక్తమార్పిడి జరపవలసి ఉంటుందని తెలిపారు. బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం ద్వారా బరువు పెరగాలని హాస్పిటల్లో ప్రసవించిన తల్లి బిడ్డ సురక్షితంగా ఉండాలని తెలిపారు. పి.ఎం.ఎం.వి.వై. పథకం ద్వారా ప్రతి మొదటి కాన్పువారికి సుమారు 5000 రూపాయలు పొందగలరని తెలిపారు. రెండవ కాన్పులో ఆడ శిశువు జన్మిస్తే అధనంగా 5 వేల రూపాయలు పొందగలరని తెలిపారు. ప్రభుత్వ వైద్యశాలలో కాన్పు అయినట్లయితే జె.ఎస్.వై. పథకము ద్వారా రూ.1000 పొందగలరని తెలిపారు. ఆరోగ్య ఆసరా ద్వారా మరియు మొత్తాన్ని పొందగలరని తెలిపారు. కాబట్టి ప్రభుత్వ వైద్యశాల ద్వారా ఎన్నో సౌలభ్యాలు ఉన్నాయన్నారు, కాబట్టి ప్రతి గర్భవతి మన ప్రభుత్వ వైద్యశాల లోనే పరీక్షలు చేసుకొని కాన్పులు చేసుకున్న తల్లి బిడ్డ సురక్షితంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జ్యోతి, ఆశాలు, ఏఎన్ఎంలు, ఎం.ఎల్. హెచ్.పి.లు పాల్గొన్నారు.

నిర్ణీత సమయంలో వినతులు పరిష్కరించాలి

అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం (పి.జి.ఆర్.ఎస్) ద్వారా వచ్చే వినతులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి 25 వినతులు వచ్చాయి. ప్రజల నుండి వచ్చిన వినతులు స్వీకరించిన అదనపు కమిషనర్ సమస్యలు తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన వినతులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చిన వినతుల్లో ముఖ్యంగా నా బిడ్డకు వికలాంగురాలి పెన్షన్ ఇప్పించాలని, మురుగు కాలువలు శుభ్రం చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇవ్వాలని, గృహాలు కావాలని, తదితర సమస్యలు ప్రజల నుండి వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, సెక్రటరీ రాధిక, డిసిపి శ్రీనివాసులు రెడ్డి, ఆర్ఓలు సేతుమాధవ్, కె.ఎల్. వర్మ, మేనేజర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యువనేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పేడు మండలం రాజులపాలెం ఎస్టీ కాలనీ చిన్నారులకు వినాయక చవితి సంబరాలలో భాగంగా యువనేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేసినట్లు యువనేస్తం అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ గిరిజన పిల్లలు బాగా చదువుకుంటేనే ఎస్టీ కాలనీలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గిరిజనుల అభివృద్ధికి యువనేస్తం అసోసియేషన్ దాతల సహాయంతో కృషి చేస్తుందని తెలిపారు. గిరిజన కాలనీలలో మార్పు రావడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ మండల కోఆర్డినేటర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

డిఇఓ ఇచ్చిన అబద్దపు స్టేట్మెంట్ను వెనక్కి తీసుకోవాలి

- భారత్ స్కౌట్స్ హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రెండు అసోసియేషన్లకు గుర్తింపు ఉన్న విషయాన్ని గుర్తించాలి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం (పి.జి.ఆర్.ఎస్) ద్వారా వచ్చే వినతులను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు డిఇఓ తిరుపతి వారు ఇచ్చిన తప్పుడు స్టేట్మెంట్ పై హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషనర్ తుంగ శ్రీకాంత్ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత దేశంలో కేంద్ర మానవ వనరుల క్రీడా మంత్రిత్వ శాఖ చే గుర్తింపు పొందిన రెండు స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలు ఉన్నాయని, భారత్ స్కౌట్స్, హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్. ఈ రెండు కూడా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో తమ స్కౌట్స్ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కేవలం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఒకటే ఉందని, హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నకిలీదని తప్పుడు ప్రచారం జరుగుతోందని అదీ కూడా ప్రభుత్వ అధికారులు ఇలా ప్రచారం చేయడం నేరమన్నారు. దీనిపై కేంద్ర మానవ వనరుల క్రీడా మంత్రిత్వ శాఖ సెక్రటరీ మీటా రాజీవ్ లోచన్ కి, కేంద్ర కేబినెట్ సెక్రటరీ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీనిపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి కంప్లెంట్ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తిరుపతిలో తమ స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యక్రమాలు ప్రారంభించ లేదని. విద్యాశాఖ వారు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కోసం ఎందుకు పదేపదే ప్రాకులాడుతున్నారో వారికే తెలియాలన్నారు. హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రెండు స్వచ్ఛంద సంస్థలో అని. ఏదీ ప్రభుత్వ సంస్థ కాదని తెలిపారు. హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ అసోసియేషన్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, వివిధ విభాగాల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ కార్యకలాపాలను నిర్వహించడానికి అవసరమైన అనుమతులు ఉన్నాయని తెలిపారు.

2023 జూన్ నెలలో కమీషనర్ పేరుతో ఇచ్చిన పత్రిక ప్రకటన కాపీని చూపిస్తూ ఇలా తప్పుడు స్టేటిమెంట్ ఇవ్వడం ద్వారా మా సంస్థకు చెడ్డ పేరు తేవాలనే ఆలోచన మానుకోవాలని హితవు పలికారు. తప్పనిసరిగా దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తామని, మా సంస్థ అభివృద్ధికి, పేరుకు భంగం కలిగించే అందరిపైనా సివిల్ క్రిమినల్ చర్యలు తీసుకుంటామని చెప్పారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పేరుతో గతంలో ఉద్యోగాల పేరుతో దోపిడీ, శ్రీవారి దేవస్థానంలో జరిగిన అవినీతిపై నేటికీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్నారో దేవునికి తెలియాలని, ఈ వీడియో నేటికీ యూట్యూబ్లో ప్రాచుర్యంలో ఉందని, హిందూస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ విద్యార్థులలో క్రమశిక్షణ, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక లక్షణాలు పెంపొందించడం, సేవా కార్యక్రమాలను పెంపొందించడం స్కౌట్స్ అండ్ గైడ్స్ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి విద్యార్థి స్కౌట్స్ అండ్ గైడ్స్లో చేరడం ద్వారా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుకుంటారని, ఉన్నత విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఉంటాయని, ప్రతీ విద్యార్థి స్కౌట్స్ అండ్ గైడ్స్లో చేరి దేశానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.

పల్లెల్లో వినాయక విగ్రహాల ఊరేగింపులు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలో వినాయకచవితిని పురస్కరించుకొని మూడు రోజులు పాటు వినాయక విగ్రహాలకు పూజలు చేసి సోమవారం వేకువజాము నుండి ట్రాక్టర్ల సహాయంతో వినాయక విగ్రహాలను ఊరంతా ఊరేగించారు. దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాక, పొలిరెడ్డిపాళెం, నెలబల్లి, మావిళ్లపాడు, తనయాలి తదితర గ్రామాల్లో మూడవ రోజు బ్యాండ్ సెట్లతో ఆయా గ్రామాలలో ఊరేగించి అనంతరం చెరువులు, నదులు, సముద్రంలో వినాయక విగ్రహాల నిమజ్జనం చేశారు. మూడు రోజులు పాటు గ్రామాల్లో వినాయక విగ్రహాలు, మైక్ సెట్లతో సందడి వాతవరణంతో నిండిపోయింది.

యువజన సంఘంచే అన్నదానం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధి లోని ఆలత్తూరు సోమవారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. అనంతరం యువజన సంఘంచే గ్రామంలోనే అందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంపై గ్రామస్తులు సంతోషం వ్యక్తపరి చారు. అదేవిధంగా కార్వేటి నగరంలోనే చిన్న నగర్ వీధిలో భారీ విగ్రహం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి పులిహోర ప్రసాదాలు పంపిణీ చేశారు. వీధి వాసులచే సాంస్కృతి కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు.

అన్నాస్వామిపల్లిలో బొజ్జగణపయ్య ఊరేగింపు

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలం అన్నాస్వామి పల్లిలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మూడవ రోజు లడ్డూ వేలం పాట పోటా పోటీగా జరిగింది. ఈ వేలం పాటలో ముచ్చేలి మునిశంకర్ రెడ్డి 40 కేజీల లడ్డూను 80 వేల రూపాయలకు సొంతం చేసుకున్నారు. అనంతరం ఆ దేవుని హారం వేలం పాట కూడా నాకు దక్కడం జరిగిందని అన్నారు.లడ్డూ వేలం పాట అనంతరం ఆ బొజ్జగణపయ్య ఊరేగింపు ను అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ముచ్చేలీ మునిశంకర్ మాట్లాడుతూ ఈ వేలం పాటలో లడ్డూ నాకు దక్కడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్ రెడ్డి, కుమార్ రెడ్డి, కపిల ముని రెడ్డి, గిరిధర్, శేఖర్, సూరి, ముచ్చేలి నవీన్, మునయ్య యాదవ్, మనోజ్, చొక్కా గిరి, జీవన్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

10న సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి 43వ వర్ధంతి

గౌరిపెద్ది రామసుబ్బశర్మ 102వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: టీటీడీ హిందూ ధార్మిక ప్రాజెక్టులు, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో సెప్టెంబరు 10వ తేదీన తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి 43వ వర్ధంతి, శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ 102వ జయంతి కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ సందర్భంగా ముందుగా ఉదయం 9.15 గంటలకు శ్వేత భవనం ఎదురుగా గల శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి విగ్రహానికి, ఉదయం 9.45 గంటలకు ఎస్వీ ఓరియంటల్ కళాశాలలో గౌరిపెద్ది రామసుబ్బ శర్మ విగ్రహానికి పుష్పాంజలి కార్యక్రమం ఉంటుంది. అనంతరం ఉదయం 10.30 గంటలకు అన్నమాచార్య కళామందిరంలో శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి వర్ధంతి సందర్భంగా సభా కార్యక్రమం నిర్వహిస్తారు. అదేవిధంగా అన్నమాచార్య కళామందిరంలో సాయంత్రం 6 గంటలకు శ్రీ గౌరిపెద్ది రామసుబ్బశర్మ 102వ జయంతి సందర్భంగా సభా కార్యక్రమం ఉంటుంది.

పారిశుద్ధ్య కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

- పీఎఫ్ కార్మికుల ఖాతాలలో జమ చేయాలి
- తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఏఐటీయూసీ జిల్లా నాయకత్వం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రుయా హాస్పిటల్ పారిశుద్ధ్య కార్మిక నాయకులు మెటర్నిటీ హాస్పిటల్లో పనిచేసే పారిశుద్ధ కార్మికుల నాయకులు మెడికల్ కళాశాలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మిక నాయకులు ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ మరియు ఏపీ మెడికల్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి మహేంద్రలతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిసి వారి సమస్యలను కలెక్టర్‌కి వివరించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డిఎంఈతోను సూపరింటెంట్‌తోను కాంట్రాక్టర్ తోను మాట్లాడి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని సూపరిడెంట్‌తో మాట్లాడి పరిష్కరించుకోవాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే.రాధాకృష్ణ చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారంకై ఏఐటియుసి పోరాటం సాధిస్తుందని మరియు ముఖ్యంగా తిరుపతి పరిసర ప్రాంతాలలో ఉన్న మూడు హాస్పిటల్లో రుయా హాస్పిటల్ మెడికల్ కాలేజీ మెటర్నిటీ కాలేజీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులను ఏ వన్ కాంట్రాక్ట్ యాజమాన్యం నిలువు దోపిడీ చేస్తోందని కార్మికుల వద్ద నుండి ఈఎస్ఐ పిఎఫ్ కార్మికుల జీతాలలో కట్ చేస్తున్న కార్మికుల ఖాతాలలో జమ చేయకుండా దుర్వినియోగం చేస్తున్నారని నెలలు తరబడి కార్మికులకు పెండింగ్లో జీతాలు పెడుతున్నారని 226 మంది పనిచేయవలసిన విధా హాస్పిటల్ లో 90 మంది కార్మికుల దగ్గర పని చేయిస్తూ 226 మంది జీతాలను ఏమని కాంటాక్ట్ యాజమాన్యం తినేస్తుందని ఇదేమని ప్రశ్నిస్తే కార్మికులు కార్మికులు మధ్య తగాదాలు సృష్టిస్తూ గలాటాలు పెట్టుకుంటూ పోలీస్ కేసులు దాకా తీసుకెళ్తున్నారని కొంతమంది కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారని కలెక్టర్ ఆదేశించిన ఫలితం లేకుండా పోతుందని అందుకే మరోసారి తిరుపతి జిల్లా కలెక్టర్‌ని కలిసి సమస్యను వివరించడం జరిగిందని సానుకూలంగా కలెక్టర్ స్పందించాలని సూపరింటెంట్‌తో కాంటాక్ట్‌కి కార్మికులకు మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించడం జరిగిందని ఇప్పటికైనా రుయా హాస్పిటల్స్ సూపర్ అటెండ్ చొరవ తీసుకొని కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా మహేంద్ర జ్యోతి పార్వతి బుజ్జమ్మ మంజులా వనజ మునిరాజా రామాదేవి మురళి రమణమ్మ సుజాతా మరియు కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

'సర్వేపల్లి' మార్గం సదా అనుసరనీయం!

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : తత్వవేత్తగా, బోధకుడుగా విద్యారంగంపై తనదైన ముద్ర వేసిన సర్వేపల్లి రాధాకృష్ణన్ మార్గం ఎప్పటికీ అనుసరనీ యమని వక్తలు అభిప్రాయపడ్డారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతిని పురస్కరించుకొని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆదివారం తిరుపతి మహతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎస్వీ, పద్మావతి విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు సిహెచ్ అప్పారావు, వి.ఉమ, శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యారంగంతో పాటు ఇతర రంగాల్లో సేవలందిస్తున్న పలువురు ఉపాధ్యా యులు, రిటైర్డ్ టీచర్లు తదితరులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత సాఫల్య బంగారు నంది, ఎక్సలెన్సీ, ఉత్తమ గురువుల పురస్కారాలు ప్రదానం చేసి, ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అభిలాష హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ చేస్తున్న కృషి అభినందించారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ ఎస్. సరోజనమ్మ రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పేద ప్రజలకు అండగా ఉంటూ నిస్వార్థ సేవలు అందిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పీలేరుకు చెందిన చిన్న ఎర్రయ్య బృందం ప్రదర్శించిన సాక్సోఫోన్ కచ్చేరి, శ్రీకాళహస్తికి చెందిన ప్రణతి రెడ్డి భరతనాట్యం అందరిని మంత్రముగ్దులను చేశాయి. కార్యక్రమంలో భాగంగా నంది అవార్డులను పుష్ప గౌడు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, బంధం వెంకటరాజు, సిఆర్ శ్రీరామ, ఎక్సలెన్సీ అవార్డులను డాక్టర్ యోగేష్ బాబు తుంగ, విజిత కృష్ణంశెట్టి, ఖాదర్ బాష షేక్, లక్ష్మీ నారాయణ, అమృత్ కుమార్ మధుసూదన్, శ్రీదేవి, దిగళా ప్రసాద్ రాజు, మరో 25 మందికి పురస్కారాలు ప్రధానం చేశారు. పద్య కవి జలకనూరి మురళీధర్ రాజు, నారాయణరెడ్డి, మధు, లోకేష్, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

గణపతి హెూమంలో పాల్గొన్న చెంచయ్య నాయుడు, ప్రతాపరెడ్డి



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, టిడిపి యువ నాయకులు వినయ్‌ల ఆధ్వర్యంలో శాస్త్రోకంగా భక్తిశ్రద్ధలతో గణపతి హెూమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నేత చెంచయ్య నాయుడు, కన్నలి ప్రతాపరెడ్డి, హాజరై హెూమంలో పాల్గొని స్వామివారి తీర్థ పదాలను స్వీకరించారు.అనంతరం భక్తులకు అన్నదాన చేపట్టారు. ఈ సందర్భంగా నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్‌లు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే గణపతి స్వామి వారికి పూజలు నిర్వహించడం, భక్తులకు అన్నదానం చేసే కార్యక్రమంలో పాల్గొనడం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. పంటలు బాగా పండాలని, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని గణపతి స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

మహిళలకు బ్యూటీషన్‌పై 3 నెలల ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాస్ - జన్ శిక్షణ్ సంస్థాన్, తిరుపతి వారి ఆధ్వర్యంలో రేణిగుంట మండలం స్థానిక పంచాలి నగర్ నందు మహిళలకు బ్యూటీషన్‌పై 3 నెలల ఉచిత శిక్షణ కార్యక్రమంను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా పొదుపు సంఘాల సంచాలకులు వి.నాగరాజు పాల్గొని మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలంటే చేతివృత్తులు నేర్చుకుని అభివృద్ధి చెందాలని తెలియజేశారు. నేటి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కుటుంబంలో ప్రతి ఒక్కరు పని చేస్తూ ముందుకు సాగాలని తెలిపారు. అంతేకాకుండా జన శిక్షణ సంస్థ నిర్వహించే వివిధ రకాల చేతివృత్తులపై శిక్షణ తీసుకోవాలని కోరారు. జన్ శిక్షణ్ సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి.సుధాకర్ రెడ్డి ప్రస్తుత పరిస్థితులలో బ్యూటీషన్ కోర్సు కు ఆదరణ ఎక్కువగా ఉండటం వలన మహిళలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. అందువలన ఈ కోర్సు ఇక్కడ ప్రారంభిస్తున్నామని, రాస్ అందిస్తున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం బ్యూటీషన్ కోర్సుకు సంబంధించి మెటీరియల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో రాణి, సత్యనారాయణ, నాగేశ్వరావు, 100 మంది మహిళలు పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం.. ముగ్గురు అరెస్టు



విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల పాపనాశనం సమీపంలోని నిషేధిత అటవీ ప్రాంతంలో ఎర్ర చందనం దుంగలను మో సుకుని వస్తున్న ముగ్గు రు వ్యక్తులను అరెస్టు చేసి, వారి నుంచి 10 ఎర్రచం దనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీ నం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఆదేశాలు మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి కి చెందిన ఆర్ఎస్ఐ టి.విష్ణు వర్ధన్ కుమార్ టీమ్ సోమవారం తిరుమల చేరుకుని, అక్కడ నుంచి వేద పాఠశాల మీదుగా పాపనాశనం వైపు వెళుతుండగా, అక్కడ నిషేధిత అటవీ ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారిని హెచ్చరించి చుట్టుముట్టే ప్రయత్నం చేయగా వారు దుంగలు పడేసి పారిపోయారు. అయితే టాస్క్ ఫోర్స్ టీమ్ వారిని వెంబడించి ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. ఆ ప్రాంతంలో 10 ఎర్రచందనం దుంగలు లభించాయి. వారిని తమిళనాడు తిరువన్నామలై జిల్లా జమునామత్తూరుకు చెందిన వారుగా గుర్తించారు. వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయగా ఎస్ఐ రఫీ విచారిస్తున్నారు.

దాతల సహకారం అభినందనీయం

- ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద టీడీపీగూడూరు మండల నాయకులు విజయవాడ వరద బాధితుల సహాయార్థం రెండు లక్షల 70 వేల రూపాయల ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే సునీల్ కుమార్‌కి అందించారు. సర్పంచ్ వెంకటేశ్వర్ల నాయుడు 50 వేల రూపాయల చెక్కును అందించారు. కోట మండలానికి చెందిన టీడీపీ నాయకులు 2 లక్షల 25 వేలు, గూడూరు మాజీ మండల ఉపాధ్యక్షురాలు మట్టం శ్రావణి 50 వేల రూపాయలు శివ కుమార్ రెడ్డి 50 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ వరద బాధితుల సహాయార్థం గూడూరు నియోజకవర్గంలో స్వచ్ఛంద సంస్థలు, నాయకులు స్పందించడం అభినందనీయమన్నారు. 38 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారని దాతలందరికీ రాష్ట్ర ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని వెల్లడించారు. మూడు రోజులపాటు విజయవాడలో వరద బాధితుల సహాయ కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని దాతలు అందించిన సహాయ చెక్కులను ముఖ్యమంత్రి కి అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్ రాజు ,శ్రీనివాసులు ,తదితరులు పాల్గొన్నారు .

ఎస్వీయూలో క్యాన్సర్‌పై సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-తిరుపతి: "బయోటెక్నాలజీ, మెడిసిన్ మరియు క్యాన్సర్ థెరపూటిక్స్" మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ ను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఛాంబర్ లో ఈ రోజు ఉదయం వి.సి. ఆచార్య అప్పారావు , రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు ఆవిష్కరించారు. యస్వీయు బయోటెక్నాలజీ విభాగం, యూనివర్శిటీ ఆఫ్ హెమటాలజీ ఆంకాలజీ, యూనివర్శిటీ ఆఫ్ అలబామా బర్మింగ్‌హామ్ తో కలిసి 2024,డిసెంబర్ 27 నుండి 29 వరకు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఈ సదస్సును నిర్వహించనున్నట్లు ఉపకులపతి అన్నారు.ఈ సదస్సు కన్వీనర్గా ఆచార్య కె.వి. సరిత (బయోటెక్నాలజీ విభాగాధిపతి) మెడికల్ ఆంకాలజీలో అసోసియేట్ ప్రొఫెసర్ మల్లా మిథున్, డాక్టర్ గంజి పూర్ణచంద్ర నాగరాజు వ్యవహరిస్తారు.ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య తులసి రామకృష్ణా రెడ్డి, ఆచార్య విజయ సారథి రెడ్డి , సైన్స్ విభాగాల ఆచార్యులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరణ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ప్రజ సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. సీపీఎం నాయకులు ఉచిత ఇసుకపై వినతి పత్రం అందచేశారు. అనంతరం పలువురు భూ సమస్యలపై వినతి పత్రం అందచేశారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని బహదూర్‌పేట నందు ఏర్పాటు చేసిన వినాయక ఉత్సవ మూర్తికి సోమవారం విశేష పూజలు నిర్వహించినట్లు తిరుపతి పార్లమెంట్ యస్.టి.సెల్.అధ్యక్షులు యం.సుబ్బయ్య తెలిపారు. బహదూర్‌పేట రాతిపనివారి వీధి నందు వినాయకచవితి శుభ సంధర్భముగా వరసిద్ది వినాయకుడు ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటుచేసి, సోమవారం 3వ రోజున విశేషపూజలు జరిపి పేదలకు, భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ ఎస్టీ.సెల్.అధ్యక్షులు యం.సుబ్బయ్య, భక్తులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఎం.ఎం.వాడ కమ్యూనిటి హాల్‌కు సీలింగ్ ఫ్యాన్ వితరణ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని ఎం.ఎం.వాడ లోని కమ్యూనిటీ హాల్ కు జనసేన వీరామహిళ పి.లక్ష్మి సీలింగ్ ఫ్యాన్ వితరణగా అందించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత.కోటా ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణం ఎం.ఎం.వాడ లోని మహిళల అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాలుకు వీరామహిళ పి.లక్ష్మి సీలింగ్ ఫ్యాన్ విరాళంగా అందించారు. స్థానిక మహిళలు రేవతి, మునెమ్మ కి ఫ్యాన్ అందించారు. ఈ కార్యక్రమంలో వీరామహిళ సొట్ట రాజ్యలక్ష్మి, నాయకులు కావలి. శివకుమార్, రవి కుమార్ రెడ్డి, సురేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై జరిగిన కుట్రపై తిరగబడ్డ మహిళలు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంపై జరిగిన కుట్రను నిరసిస్తూ అధిక సంఖ్యలో మహిళలు నారాయణవనం హైవేలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మండల స్థాయి దళిత మహిళలు అఖిలపక్షం దళిత నాయకులు పాల్గొన్నారు. సోమవారం ఉదయం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు శాంతియుతంగా నిరసన తెలిపారు. పలువురు దళిత మహిళలు మాట్లాడుతూ 45 సంవత్సరాల పాటు రాజకీయ జీవితంలో మచ్చలేని రాజకీయ నాయకుడిగా ఎదిగిన వ్యక్తి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు. గ్రామస్థాయి నుంచి అంబేద్కర్ సంఘం నాయకుడిగా ఉద్యమకారుడుగా సర్పంచ్ గా ఎంపిటిసిగా వైస్ ఎంపీపీ గా అనేక సెంట్రల్ బోర్డు మెంబర్ గాను జడ్పిటిసిగా పదవులు అనుభవించిన నిత్యం ఆయన ప్రజల కోసమే సేవ చేశారని తెలిపారు. మండల స్థాయిలో ఆయన చేసిన అభివృద్ధి సంక్షేమం చేసిన సేవలను నేటికీ మరవమన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి బయటికి వచ్చే సమయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై ఆయన చేసిన అవినీతిపైన బహిర్గతం చేయడం ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరడం తెలుగుదేశం పార్టీ తరఫున సెక్యూరిటీ ఎమ్మెల్యేగా గెలుపొందిన వ్యక్తి అన్నారు. రాజకీయంగా ఆయన్ని తెలుగుదేశం పార్టీ నుంచి దూరం చేయడంతో పాటు గత ఎన్నికల్లో గెలవకుండా ఉండడం కోసం తెలుగుదేశం పార్టీలోనే కొంతమంది స్వతంత్ర అభ్యర్థి యాతాటి రమేష్ బాబు మాజీ ఎమ్మెల్యే హేమలత నారాయణవనం చెందిన తెలుగుదేశం అధ్యక్షులు గిరిబాబు కెవిపి పురం నుంచి మునస్వామి యాదవ్ కొండూరు బాలరాజు వీరంతా కలిసికట్టుగా ఆయనపై ఒక పథకం అన్నారు. రాజకీయంగా ఎదుర్కోవడం కష్టమని భావించి ఇలా పని ఈ కేసులో ఇరికించారన్నారు. సత్యవేడు నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలుగా ఉన్న వరలక్ష్మిని వీరు పావుగా వాడుకొని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను రాజకీయంగా భూస్థాపితం చేయడం కోసం పన్నిన కుట్రలో భాగమన్నారు. ఎమ్మెల్యే ఆదిమూలంపై వచ్చిన ఆరోపణలో ఏ మాత్రం నిజం లేదని ఇదంతా జరిగిన రాజకీయ పెద్ద కుట్రని ఈ కుట్రలో ఆదిమూలం బలైపోయారని తెలిపారు. ప్రభుత్వం పోలీసులు కూడా ఆదిమూల విషయంలో జరిగిన కుట్రను బయటికి తీసి వారి పైన కూడా చర్యలు తీసుకోవాలని మా దళిత జాతికి జరిగిన అవమానాన్ని ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హోమ్ మినిస్టర్ మంగళపూడి అనిత లోకేష్ బాబు అందరూ కేసు కు సంబంధించి పూర్తిస్థాయి సమాచారం తెలుసుకొని మా దళిత జాతికి న్యాయం చేయాలని కోరారు. ఈ శాంతియుత నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు అనంతరం అంబేద్కర్ విగ్రహం నుంచి నారాయణ వనం పోలీస్ స్టేషన్ దగ్గరకు భారీగా తరలివచ్చిన మహిళలు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు తగు న్యాయం జరిగే విధంగా కుట్రలో భాగస్వాములైన వారిని అరెస్ట్ చేయడంతో పాటు వరలక్ష్మి, భర్తను కూడా విచారణ జరపాలని ఫిర్యాదు అందజేశారు.

ఉద్యానవన పంటలతో లాభసాటి వ్యవసాయం

ప్రాజెక్టు ఆఫీసర్ బాలాజీ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రైతులకు లాభాలు తీసుకువచ్చే ఉద్యానవన పంటల వైపు మొగ్గుచూపాలని ప్రాజెక్టు ఆఫీసర్ బాలాజీ రెడ్డి తెలిపారు. రాష్ట్రీయ సేవా సమితి (రాస్) లోని సేవ నిలయం నందు పాప నాయుడు పేట శాఖలో రైతు రుణమేళా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రాజెక్టు ఆఫీసర్ బాలాజీ రెడ్డి మాట్లాడుతూ రైతులకు రుణాలతో పాటు వ్యవసాయ మెలుకువలపై వ్యవసాయ శాస్త్రవేత్తల ద్వారా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం, క్షేత్రస్థాయి పరిశీలనకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలియజేశారు. సాంప్రదాయ వ్యవసాయ విధానం వీడనాడి శాస్త్రీయ వ్యవసాయ విధానము ను పాటించడం, వాణిజ్య పంటల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఎఫ్‌పిఒ ద్వారా మరింత అభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, ఉద్యాన పంటల శాస్త్రవేత్త డాక్టర్ దివ్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, వాణిజ్య పంటలైన మామిడి తోట,పూల తోటలు, ఆకుకూరలు, కూరగాయలను మిశ్రమ పంటలుగా వేరుశనగ వరి పంటలలో సాగు చేసుకుని ఆదాయాన్ని పెంపొందించే విధానాన్ని వివరించారు. వేరుశెనగ విత్తనాలు, వరి విత్తనాలను, ఉద్యాన పంటలైన విత్తనాలు, మొక్కలను దత్తత గ్రామాలకు రైతులకు ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. రైతులు పంచాయితీ, మండల స్థాయి, కృషి విజ్ఞాన కేంద్రం లోను, వ్యవసాయ విశ్వవిద్యాలయాల స్థాయిలలో ఏమి జరుగుతుందని తెలుసుకొని ఆధునిక పద్ధతుల ద్వారా లాభసాటి వ్యవసాయం పొందవచ్చునని తెలియజేశారు. రాస్ సంస్థ రైతులకు అందిస్తున్న రుణాలను వాణిజ్య పంటలకు వినియోగించడం వల్ల ఆదాయ స్థాయి పెంపొందించుకునే దాని గురించి వివరించారు. ఈ రైతు రుణమేళా కార్యక్రమంలో ఏర్పేడు మండలంలోని 34 గ్రామాల నుండి 87 మంది రైతులకు 43 లక్షల 5 వేల రూపాయలను రుణాలుగా అందించారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు క్షేత్రస్థాయి అధికారి ఓటి వెంకటేశ్ కుమార్ ,అప్పుల విభాగము ఎం.మునీంద్ర, నిర్వహణ సమాచార వ్యవస్థముని పార్థసారథి, ఆఫీసర్ అసిస్టెంట్ కిరణ్ పాల్గొన్నారు.

ఆహార పొట్లాలు పంపిణీ



విశాలాంధ్ర - గూడూరు :గిద్దలూరి రమణయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని పేదలకు భోజనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ఫౌండర్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ మా తండ్రి గిద్దలూరి రమణయ్య జయంతి సందర్భంగా పేదలకు భోజనాన్ని పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్ లో పలు సేవ కార్యక్రమాలు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు.

గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు :గూడూరు పట్టణంలోని జన విజ్ఞాన వేదిక గూడూరు వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు నిరుపేద గర్భిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతలుగా వి.ఎస్.ఆర్. స్కూల్ అధినేత నంది మండలం బాలకృష్ణం రాజు, విజయకుమార్ రెడ్డిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ షరీనా, డాక్టర్ రాజాలు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ షరీనా మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక వారు పది సంవత్సరముల నుండి మా ఆసుపత్రిలోకి వచ్చే నిరుపేద గర్భిణీలకు పోషకాహారం అందిస్తున్నారని తెలిపారు. అంతే కాకుండా జనవిజ్ఞాన వేదిక లాంటి సంస్థలు సమాజం కోసం పాటుపడుతూ సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న జేవివి సభ్యులందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో జేవివి. అధ్యక్షులు వేగూరు రాజేంద్రప్రసాద్, నంది మండలం బాలకృష్ణంరాజు, మునిగిరీష్, నాగరాజు, చెంచు నారాయణ, రామమోహన్, గుర్రం విజయబాబు, అశోక్, ఆనంద్, ప్రభాకర్, సుబ్బారావు, సురేష్, జగదీష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఎమ్మెల్యే చేయూత

విశాలాంధ్ర - గూడూరు : విజయవాడలో భారీ వరదలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం అనేక ప్రాంతాల్లో పర్యటించి ప్రజల సమస్యలు పరిష్కారానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు అని వరద బాధితుల సహాయార్థం నియోజకవర్గం ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ దుప్పట్లను బాధితులకు అందించేందుకు విజయవాడకు పంపిస్తున్నారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు శీలం కిరణ్ కుమార్ వెల్లడించారు.గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ నుండి విజయవాడ వరద బాధితులకు అందించేందుకు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఏర్పాటు చేసిన దుప్పట్ల వాహనాన్ని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు శీలం కిరణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకునేందుకు గూడూరు నియోజకవర్గంలో స్వచ్ఛంద సంస్థలు పలు సంఘాలు నాయకులు ఆర్థిక సహాయం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిమి శ్రీనివాసులు ,సోమిశెట్టి చెంచురామయ్య ,రవీందర్ రెడ్డి ,మురళి ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు .

అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు

ప్రొఫెసర్ వైవి. రామిరెడ్డికి సన్మానం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : టీచర్స్ డే సందర్భంగా అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షులు ప్రొఫెసర్ వై.వి. రామిరెడ్డి ని ఏ.బి.ఆర్.ఎస్.ఎం అసోసియేషన్ సభ్యుడు డాక్టర్.ఎన్. బాలసుబ్రమణ్యం సన్మానించారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యా మండలికి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.ఈ విషయంపై ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిదని ఆయన తెలిపారు.

పకడ్బందీగా మధ్యాహ్నం భోజనం అమలు చేయాలి:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా లోని ప్రభుత్వ బడుల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ను పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలులో మెనూ మార్పులపై క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించాలన్నారు. క్షేత్రస్థాయి లో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఎస్ఎంసీ కమిటీ సభ్యుల నుంచి మెనూ మార్పు పట్ల సలహాలు, సూచనలు రెండు రోజుల్లోపు సేకరించాలని తెలిపారు. ఈ కసరత్తును పకడ్బందీగా ప్రాధాన్యతగా భావించాలన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాన్ని పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందని వెల్లడించారు. ఈ సమావేశంలో డీఈఓ దేవరాజు, ఏపీసీ వెంకటరమణారెడ్డి, ఎంఈఓలు, హెచ్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

పోషక లోప వ్యాధులపై అవగాహన

విశాలాంధ్ర - వి.కోట: ఎ పోషక లోప వ్యాధులపై గర్భవతులు, బాలింతలు, పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. సోమవారం యడగొరికి సెక్టార్ పరిధిలోని తోటక నుమ అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్ర మంలో సూపర్ వైజర్ రాధా మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల వచ్చే రక్త హీనత నివారణ, పోషక లోప వ్యాధుల నివారణ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చాముండేశ్వరి, నవనీత, నాగరత్నమ్మ, బి. జ్యోతి, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి తక్షణమే కేంద్రం సహాయమందించాలి

వరద బాధితులను ఆదుకోవాలి - కాంగ్రెస్ నేత తులసి రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్రంలో వదల కారణంగా విజయవాడ పరిసర ప్రాంతాలకు భారీగా నష్టం చేకూరిందని, తక్షణమే కేంద్రం స్పందించి వరద సాయం కింద 7,000 కోట్లు రాష్ట్రానికి కేటాయించాలని కాంగ్రెస్ సీనియర్ నేత తులసి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం చిత్తూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వరదలను జాతీయ విపత్తుగా పరిగణించి కేంద్రం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలన్నారు ఈ విలేకరుల సమావేశంలో డిసిసి అధ్యక్షులు భాస్కర్, చిత్తూర్ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టిక్కీ రాయల్, కాంగ్రెస్ నేతలు రవి, ధనుంజయ నాయుడు గోవర్ధన్ రెడ్డి, నరేష్ ,సురేష్ నాని తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యస్వామి వారిని సేవలో జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - రామకుప్పం : మండల కేంద్రమైన రామకుప్పం నెలకొని ఉన్న శ్రీ వళ్ళీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్య స్వామి వారిని చిత్తూరు జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు దంపతులు దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు అనంతరం స్వామి వారికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను కల్పించి దంపతులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందించారు అనంతరం సుబ్రహ్మణ్య స్వామి వారి సోమవారోత్సవాల లో భాగంగా ఆలయంలోని సిసి కెమెరా ఫుటేజ్ లను పరిశీలించారు మూడు రాష్ట్రాల కూడలి కావడంతో సోమవారోత్సవాలుకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు పోలీసులకు పలు సూచనలు చేశారు కార్యక్రమంలో డీఎస్పీ పార్థసారధి, సిఐ మల్లేష్ యాదవ్ ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బంది మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి, తెదేపా నాయకులు సీతాపతి, రామకృష్ణప్ప, చలపతి, చిన్నికృష్ణ, మహమ్మద్ రఫీ, ఆదిల్ బాషా, వెంకట రమణ, నియాజ్ తదితరులు పాల్గొన్నారు

భగవంతుడి సేవే పరమావధిగా శ్రీ తిరుమలనంబి కైంకర్యం

శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : భగవంతుడి సేవే పరమావధిగా భావించి శ్రీ తిరుమలనంబి జీవితం మొత్తాన్ని శ్రీవారి కైంకర్యానికి అంకితం చేశారని శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి అన్నారు. ప్రముఖ వైష్ణవాచార్యులు శ్రీ తిరుమలనంబి 1051వ అవతార మహోత్సవం సోమవారం తిరుమలలోని దక్షిణ మాడ వీధిలో గల శ్రీ తిరుమలనంబి ఆలయంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీమాన్ శ్రీవణ్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి అనుగ్రహభాషణం చేస్తూ శ్రీ తిరుమలనంబి తన తాతగారు అయిన శ్రీ యమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనం తీర్థం నుండి ప్రతిరోజూ జలాన్ని తీసుకువచ్చి శ్రీవారిని అభిషేకించేవారన్నారు. వృద్ధాప్యంలో కూడా పాపనాశనం తీర్థం నుండి తీసుకువస్తున్నప్పుడు స్వామివారు జాలిపడి అంజనాద్రిలో ఉద్భవింపచేసిన ఆకాశగంగ తీర్థంతో అభిషేకం చేయవలసిందిగా ఆజ్ఞాపించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. సాక్షాత్తు భగవంతుడు ఉపదేశించిన భగవద్గీతలోని 700 శ్లోకాలను సంగ్రహించి శ్రీ యమునాచార్యులు 32 శ్లోకాలతో గీతార్థ సంగ్రహం పేరుతో గ్రంథం రచించారని చెప్పారు. ఈ శ్లోకాలు బ్రహ్మవిద్యతో సమానమైనవని కొనియాడారు.అనంతరం టీటీడీ అదనపు ఈవోసిహెచ్ వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, శ్రీవేంకటేశ్వరస్వామివారికి తీర్థ కైకర్యం చేసిన తిరుమల ప్రథమ పౌరుడు శ్రీ తిరుమలనంబి అని అన్నారు. శ్రీవారి కైంకర్యాలు చేసేందుకు శ్రీ తిరుమలనంబి 973వ సంవత్సరంలో తిరుమలకు చేరుకున్నారని తెలిపారు. తిరుమలనంబి స్వామివారికి పుష్పకైంకర్యం, మంత్రపుష్పకైంకర్యం, వేదపారాయణ కైకర్యం, ఇతర కైంకర్యాలను చేస్తూ తిరుమలలో ఉంటూ అపరభక్తుడిగా నిలిచాడని చెప్పారు. శ్రీవారి వైభవాన్ని నలుదిశలా చాటడానికి కృషి చేసిన పరమ భక్తుల జన్మదినాల సందర్భంగా ప్రతి సంవత్సరం వారి పేరుపై ఉన్న ఉప ఆలయాల్లో వార్షికోత్సవాలు టీటీడీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.అనంతరం ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, కేరళ రాష్ట్రాల నుండి విచ్చేసిన 16 మంది ప్రముఖ పండితులు శరణాగతి తత్వాన్ని గురించి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో టీటీడీ ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రాం అధికారి రాజగోపాల్, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ప్రోగ్రాం అధికారి పురుషోత్తం, తిరుమలనంబి వంశీకులు తాతాచార్య కృష్ణమూర్తి, సి.రంగనాథన్, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా గణపతి నిమజ్జనాలు

ఊపిరి పీల్చుకున్న పోలీసులు

విశాలాంధ్ర - వి.కోట : వారం రోజులుగా మండల కేంద్రం పోలీసుల వలయంలో చిక్కుకుంది. సోమవారం మండల కేంద్రంలో వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా జరగడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. సరిగ్గా వారం రోజుల క్రితం సోమవారం ఓ క్రికెట్ బంతి వల్ల రెండు కుటుంబాల నడుమ జరిగిన సంఘటన దురదృష్టావశాత్తు హిందూ ముస్లింల మధ్య గొడవకు కారణం కావడంతో మండలంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ , ఎస్పీ మణికంఠ చందోల్ లు నేరుగా యంత్రాంగంతో రంగంలోకి దిగడం ఒక పక్క కేసులు నమోదు చేయడం మరో పక్క శాంతి చర్చలు చేసి ఇరు వర్గాల నడమ సుహృద్భావం తో మెలిగేలా సయోధ్యగా చేయడం జరిగింది. ఇదే సమయంలో వినాయక చవితి రావడం ఈ సోమవారం వినాయక నిమజ్జనాలు జరగనుండటంతో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సబ్ కలెక్టర్ మనోజ్ రెడ్డి, జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ లు మండల కేంద్రంలో పలుమార్లు పర్యటించి ముందస్తు ప్రణాళికలను రచించారు. అదే ఆదేశాలతో కదిలిన స్థానిక పోలీసులు పట్టణాన్ని పూర్తిగా అందులోకి తీసుకొని పహారా కాశారు. పలమనేరు డిఎస్పి ప్రభాకర్ రెడ్డి, స్థానిక సిఐ సోమశేఖర్ రెడ్డి, ఎస్సై బాబుతో కలసి జిల్లా నలుమూలల నుండి రప్పించుకున్న పోలీసు సిబ్బంది తో పకడ్బందీగా నిమజ్జనాలు కార్యక్రమం విజయవంతంగా అమలు చేశారు. ముఖ్యంగా నిమజ్జనాలు చేసేందుకు తీసుకెళుతున్న వాహనాలు కొన్ని కీలక ప్రాంతాల మీదుగా వెళ్లే సమయంలో వ్యవహరించిన తీరు చాకచక్యం ప్రశంసనీయం. కాగా అదే సమయంలో నిమజ్జనం వాహనాలు జామీయా మసీదు ప్రాంతం చేరుకున్న సమయంలో ముస్లిం సోదరులు హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే సందేశం ఇచ్చేలా ఐక్యత చాటుకునేలా విగ్రహం ఉన్న వాహనాన్ని సడపడం విశేషం.. ఇదిలా ఉండగా నిమజ్జనాల ర్యాలీ లో జిల్లా పరిషత్ ఛైర్మెన్ జి. శ్రీనివాసులు తో పాటు పీస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. విగ్రహాలు స్థానిక వైఎస్సార్ సర్కిల్ నుండి బయలుదేరి బజారు వీధి మీదుగా వేణుగోపాల స్వామి వీధిపై బయలు దేరి స్థానిక పత్రపల్లి చెరువు లో నిమజ్జనాలు చేశారు. నిమజ్జనాల కోసం సర్పంచ్ లక్ష్మమ్మ చెరువు దగ్గర క్రేన్ లను, గజ ఈత గాళ్ల ను ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి వసతులు కల్పించారు. దీంతో పోలీసులే కాకుండా పట్టణ వాసులు కూడా హమ్మయ్య... కాపాడావు గణపయ్య అనుకుంటున్నారు.

దేశ ప్రధాని అయినా గురువుకు శిష్యుడే : జడ్పీటీసి

విశాలాంధ్ర - పాకాల దేశానికి ప్రధాన మంత్రి అయినా,రాష్ట్ర పతి అయినా ఒక గురువుకు శిష్యుడేనని పాకాల జడ్పీటిసి పద్మజా రెడ్డి పేర్కొన్నారు.సోమవారం స్థానిక పట్టణంలోని యన్.వి.యన్. పాఠశాల నందు ఉపాధ్యాయ దినోత్సవం ఈ కార్యక్రమానికి జడ్పీటిసి పద్మజా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని మంచి సమాజాన్ని తయారు చేయడంలో ఉపాధ్యాయుల దే కీలక పాత్ర అన్నారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బాలసుబ్రమణ్యం, శ్రీరంజని, రుతు పావని లను సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ మండల విద్యాశాఖాధికారులు బాబ్జి, లింగయ్య, ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ,నాగరాజ, సుమలత,చౌదరి, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

ముంపుకు గురైన ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ



విశాలాంధ్ర - కుప్పం : విజయవాడలోని 30వ డివిజన్ పరిధిలో వరదల వల్ల ముంపుకు గురైన ఇళ్లను ఐఏఎస్ లక్ష్మీషా, అధికారులతో కలిసి సిఎం చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు పరిశీలించడం జరిగిందని, నష్టపరిహారాన్ని గుర్తించి నోట్ చేసుకొని, ముంపుకు గురైన ప్రజలను వరద బాదితులు అందర్నీ కలవడం జరిగిందని సిఎం చంద్రబాబు వారిని ఆదుకొంటారని ధైర్యం చెప్పడం జరిగిందని, అధికారులను వీలైనంత త్వరగా నష్టపరిహారాన్ని అందించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.

వాసవి వనిత క్లబ్ చే విలేకరులకు సన్మానం

విశాలాంధ్ర-చౌడేపల్లి : వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మండల విలేకరులకు ఘనంగా సన్మానం జరిగింది స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో విలేకరులను సన్మానించారు ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ నిత్యం సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసే విలేకరులను సన్మానించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొగరపు కృష్ణమూర్తి వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు ఐయం రామకుమార్ ఉషారాణి కార్యదర్శులు శ్రీనాథ్ పుష్పలత కోశాధికారులు లోకేష్ లలితకుమారి మండలంలోని విలేకరులు స్థానికులు పాల్గొన్నారు.

ధర్మపరిరక్షణ గణపతిని దర్శించిన శుఖబ్రహ్మాశ్రమ పీఠాధిపతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణం లోని నాగుల గుంటవద్ద సత్యవ్రత భాస్కర క్షేత్ర అన్నదాన ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధర్మపరిరక్షణ గణపతిని శు ఖబ్రహ్మాశ్రమ పీఠాధి పతులు శ్రీ విద్యస్వరూపానందగిరి స్వామీజీ సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వరూపానందగిరి స్వామి మాట్లాడుతూ అధర్మం లోకంలో విజృంభించి నప్పుడు ధర్మాన్ని పరిరక్షించడానికి భగవంతుడు ఉద్భవిస్తాడని, అనే నీతివాక్యంతో ఏర్పాటు చేసిన సత్య వ్రత భాస్కర క్షేత్రం అన్నదాన ట్రస్ట్ సభ్యులకు ఆయన అభినందనలు తెలియజేశారు. మానవాళి అధర్మాన్ని వదలకపోతే కర్మ వెంటాడు తుందనేది గుర్తించుకోవాలని స్వామీజీ తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు ధర్మాన్ని పాటించి ఆ మహావిష్ణు కృపకు పాత్రులు కావాలని కోరారు. సంభవామి యుగే యుగే ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే సరే ధర్మాన్ని పాటించకపోతే అప్పుడు దేవుడు సాక్షాత్కరిస్తాడు అని ఈ సందేశంతో మేము ఈ సందేశాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు, భక్తులు, పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదానానికి శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన రాజేష్ కొరారి అనే భక్తుడు సోమవారం రూ. 1.26లక్షలు విరాళంగా అందజేశారు. అదేవిధంగా ముత్యాల ముక్కు వెండి చెంబు, గురు దక్షిణామూర్తి స్వామివారికి గంధపు గిన్నె విరాళంగా అందించారు. ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ఆర్ కృష్ణారెడ్డి ఈ విరాళం స్వీకరిం చారు. దాతకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలు శ్యామ్ లత ఘనంగా సన్మానం

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : నారాయణ వనం మండలం కేంద్రములోని బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం మనం ఇంటర్నే షనల్ ఫౌండేషన్ వారు రెండు తెలుగు రాష్ట్రాలలోని ఉత్తమ ఉపాధ్యాయులను, సేవా దృక్పథం కలిగిన వారిని, అంకిత భావంతో పనిచేసే వారిని గుర్తించి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా హైదరాబాద్ లోని దేవులపల్లి రామానుజం తెలంగాణ సారస్వత పరిషత్ నందు ఘనంగా సన్మానించారు. అందులో భాగంగా జడ్పీ హైస్కూల్ ప్లస్,నారాయణవనం లో జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు కె వి శ్యామలత సన్మానించారు. ఈమె తిరుపతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా కూడా సెలెక్ట్ అవ్వడంతో నారాయణవనం బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శశికళ తో పాటుగా తోటి ఉపాధ్యాయులు ఆమెను ఘనంగా సన్మానించి పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వినాయకుని నిమజ్జనాలను ఘర్షణ లేకుండా చేసుకోండి: సీఐ

విశాలాంధ్ర - దొరవారి సత్రం : వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహాల నిమజ్జనాలను ఎలాంటి ఘర్షణలు లేకుండా చేసుకోవాలని నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వర రావు అన్నారు. సోమవారం దొరవారి సత్రం మండల పరిధిలోని తనియాలి గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న యువతతో ఫ్రెండ్లీ పోలీస్ పై అవగాహన కల్పిస్తూనే వారికి పలు సూచనలను తెలియజేశారు. ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ఉండాలన్నారు. గ్రామంలో ఎలాంటి వివాదాస్పద వాదనలకు పాల్పడకూడదని హెచ్చరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాని దర్శనం చేసుకున్నారు. వీరితో పాటు టీడీపీ మండల తెలుగు యువత అధ్యక్షులు విజయ్ కుమార్, నాయకులు వల్లం చంద్రయ్య ఉన్నారు.

రికార్డు స్థాయిలోశ్రీ సిద్ధి వినాయక లడ్డూ వేలం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో 40 ఏళ్ల చరిత్రలో మొదటిసారిగా ఈరోజు నైవేద్యం లడ్డు వేలం చాలా ఘనంగా నిర్వహించబడినది. అందులో భాగంగా తిరుమల వాస్తవ్యుడు బాలాజీ నగర్ డోర్ నెంబర్ 382 నివసించు తనుజ్ అత్యధికంగా వేలంపాటలో 78600 రూలడ్డును పాడుకోవడం జరిగినది. దీనిలో యువకులు, భక్తులు చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది.

గణపతి దేవా...! నీ నిమజ్జనానికి నీళ్ళేవి..?

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : వర్షంలేదు. ఎక్కడా నీళ్ళు లేవు.. చెరువులు ఎండిపోయాయి. నా చవితిని పిల్లలు యువకులు ఆనందంతో సంబరాలు, గణపతి దేవుడు ఉత్సవాలు వినాయక చవితి ముగింపు దశలో ఊరూర, వీధి వీధికి విగ్రహాలు మట్టి విగ్రహాలు, రకరకాల రసాయనిక రంగులతో తయారు చేయబడిన విగ్రహాలు ఊరువాడ వెలిశాయి. అయితే ఎక్కడా చుక్క నీరు లేదు. గణపతి దేవా నీటి కొరత రాకుండా చూసుకో తండ్రీ అంటూ ఆయనపై భారం వేసి భక్తులు విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. నిమజ్జనానికి ఈ రకంగా ఆందోళన చెందుతున్నారు మండలంలో పలు గ్రామాల నుండి సోమవారం మూడవరోజు పండగ వాతావరణం లో అన్నదానం చేశారు, పందరి భజనలు, కోలాటాలు తో సంబరాలు జరుపుకున్నారు.సరైన వర్షాలు లేకపోవడంతో జిల్లాలో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఎక్కడ చెరువుల్లో నీరు లేదు.తగినంత మోతాదులో చెరువులలో నీరు లేనిఫలితంగా పెద్ద విగ్రహాలను నిమజ్జనం చేయలేని పరిస్థితి ఏర్పడింది. ఇక ఫైరింజన్లతో తడిపి నిమజ్జనం చేసే పరిస్థితి ఏర్పడుతుందేమో.. నిమజ్జనం చేయడానికి చెరువులలో నీళ్లు బొత్తిగా లేకపోవడంతో చిన్నపిల్లలు మట్టి విగ్రహాలు నిమజ్జనం చేయడానికి కూడా నీరు లేని దుస్థితి ఏర్పడింది. నిమజ్జనం అనేది హిందూ ఆచారాల ప్రకారం తాత్కాలికంగా ప్రతిష్ఠించిన విగ్రహాలు పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత నీటి ప్రవాహంలో కలపడం ఆనవాయితీ, నిమజ్జనం చేసే ముందు పూజలు అందుకున్న వినాయకుడు భక్తిశ్రద్ధలతో గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహిస్తారు, పెద్ద ఎత్తున బాణాసంచిపేల్చుతారు, డీజే మ్యూజిక్ తో రకరకాల నృత్యాలతో, ప్రత్యేక పూజలు కూడా నిర్వహించి వరాలు పొందుతుంటారు. చెరువులలో నీరు కరువు ఉన్నప్పటికీ పెద్ద విగ్రహాలు నిమజ్జనం చేయడానికి దూర తీర ప్రాంతమైన సముద్రానికి పరుగులు తీయాల్సిన దుస్థితి ఏర్పడింది.భాద్రపద శుద్ధ చవితి మొదలు వినాయకుడికి నవరాత్రి పూజలు చేసిన తరువాత, మట్టి వినాయక విగ్రహాలను ఆడంబరంగా తీసుకొని వెళ్ళి దగ్గరలోని బావి, వాగు, చెరువు, నది, సముద్రం ఇలా ఏదైన మంచినీటి వనరులలో నిమజ్జనం చేస్తారు. కానీ వాతావరణ మార్పుల వలన గుంటలు, కాలువలు, చెరువులలో నీరు లేకపోవడంతో సుమారు 120 కిలోమీటర్లు దూరం సముద్ర తీరమైన 'తూపిలిపాలెం' వద్ద నిమజ్జనం చేయడానికి వాహనాలలో భక్తులు తీసుకెళ్లి నిమజ్జనం చేస్తున్నారు, నిమజ్జనం చేసి అర్ధరాత్రి కి వినాయక భక్తులు తిరిగి గృహాలకు చేరుకుంటారు.

ఆధారాలు లేని ఆరోపణలు ఎదుగుదల ఓర్వలేక నిందలు

సోషియల్ మీడియా పోస్టులపై - దేవర మనోహర్

విశాలాంధ్ర - చంద్రగిరి: నా రాజకీయ ఎదుగు దలను, ప్రజాదరణను చూసి ఓర్వలేక సోషియల్ మీడియాను వేదికగా చేసుకుని కొందరు ఆధారాలు లేని ఆరోపణలు చేయడాన్ని చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జి దేవర మనోహర్ ఖండించారు. సోమవారం చంద్రగిరి ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దేవర మనోహర్ మాట్లాడుతూ తిరుచానూరులో కబ్జాలకు పాల్పడుతున్నానని నాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వైసీపీ అవినీతిపై ప్రాణాలు పెట్టి పోరాడానని గుర్తు చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో 2019 నుంచి జనసేన పార్టీని పల్లెపల్లెకు తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేశానన్నారు. జనసేన పార్టీకి వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. జనసేన పార్టీ లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ శ్యామల ద్వారా తిరుపతి ఎస్పీని కలిసి ఆధారాలతో పాటు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలకు అనుగుణంగా కూటమి నేతలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారం పైనే దృష్టి క్రేంద్రీకరిస్తామని మరోసారి స్పష్టం చేశారు. ఈ మీడియా సమావేశంలో తిరుపతి రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు పగడాల యువరాజ్, ఉపాధ్యక్షుడు వాకా మురళి తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నప్రసాదం పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ధర్మకర్త దొడ్ల కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఆవరణలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.వినాయక చవితి మహోత్సవం సందర్భంగా మూడవ రోజు సోమవారం దొడ్ల కరుణాకరరెడ్డి ఆధ్వర్యంలో 1000మంది భక్తులకు అన్నదానం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తుల సహాయ సహకారాలతో ప్రతి వినాయక చవితి సందర్భంగా ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మిత్రులు సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలియజేశారు.

వినాయక నిమజ్జనంలో అపశృతి

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేటపట్టణానికి చెందిన ముగ్గురు యువకులు, సోమవారం వాకాడు మండలం, తూపిలిపాలెంబీచ్, బంగాళాఖాతం సముద్రంలో వినాయక విగ్రహం నిమజ్జనం చేస్తూ గల్లంతయినారు. స్థానిక వివరాలు మేరకు వినాయక విగ్రహ నిమజ్జనం కొరకు నాయుడుపేట పట్టణం కామమ్మ గుడి నుంచి వినాయక విగ్రహం వాకాడు మండలం తూపిలిపాలెం వద్ద సముద్రముకు తీసుకుని వెళ్లారు విగ్రహం నిమజ్జనం చేసే క్రమంలో అలలు తాకిడికి ఫయాజ్,మునిరాజా, శ్రీనివాసులు అనే ముగ్గురు యువకులు సముద్రంలో కొట్టుకుని పోయారు.వెంటనే అప్రమత్తమైన పోలీస్ అధికారులు గజఈత గాళ్లతో,మెరైన్ సిబ్బందితో యువకులను గంటల తరబడి సముద్రంలో శోధించారు.వీరిలో మునిరాజాను మెరైన్ అధికారులు ప్రాణాలతో రక్షించి, చికిత్స నిమిత్తం వాకాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మరో అరగంట తీవ్రంగా శ్రమించిన మెరైన్ సిబ్బందికి ఫయాజ్ మృతదేహం లభించింది.మునిరాజా పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గల్లంతయిన శ్రీనివాసులు కొరకు పోలీస్ అధికారులు తీవ్రంగా గాలిస్తున్నారు. అప్పటివరకు తమతో సరదాగా ఆటలాడుతూ,భక్తిశ్రద్ధలతో వినాయకుడి విగ్రహం వద్ద గడిపిన తమ మిత్రుడు ఫయాజ్ ఇక లేడు అన్న విషయం తెలిసిన తర్వాత ఫయాజ్ మృతిని జీర్ణించుకోలేని స్నేహితులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న మునిరాజా ప్రాణాలతో బయటపడాలని, మరోమిత్రుడు శ్రీనివాసులు సముద్రం నుంచి క్షేమంగా తిరిగి రావాలని వారి స్నేహితులు కోరుకుంటున్నారు.విషయం తెలుసుకున్న కావమ్మ గుడి సెంటర్కు చెందిన స్థానికులు భారీ సంఖ్యలో తూపిలిపాలెం వద్దకు చేరుకొని తమ సంబంధికులు యోగ క్షేమాలు ఆరాతీస్తున్నారు.మృతిని తల్లిదండ్రులు, గల్లంతైన యువకుల సంబంధికులు ఆర్తనాధాలతో తూపిలిపాలెం పాలెం బీచ్ కన్నీటి సంద్రమైంది. పోలీసు అధికారులు ఎన్ని ప్రమాద హెచ్చరికలు జారీచేసిన, అత్యుత్సాహం,అజాగ్రత్తలతో యువతప్రమాదవశాత్తు మృత్యువాత పడడం బాధాకరం.

విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరానికి చెందిన రోహిణి అనే విద్యార్థినికి జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ తరపున పదివేల రూపాయలను చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అందజేశారు. పదవ తరగతి పరీక్షల్లో 600 మార్కులు గాను 596 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ చూపిన రోహిణి ని ఇటీవల రాష్ట్ర గవర్నర్ తో పాటు ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రులు అభినందించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చిత్తూరు ఎమ్మెల్యే ఆ విద్యార్థినిని అభినందించి ఆర్థిక సాయం అందజేశారు.

అర్జీలను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలి : కలెక్టర్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 157 అర్జీలు -ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించాలి

విశాలాంధ్ర-తిరుపతి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చిన అర్జీలను నిర్దేశించిన సమయం లోపు సత్వరం పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డా . ఎస్ వెంకటేశ్వర్ అధికారులకు సూచించారు.సోమవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ డి ఆర్ ఓ పెంచల్ కిషోర్, డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, నరసింహులు ల తో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించారు.శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ శాఖ - 93, పంచాయతీ రాజ్ -14, పోలీస్ శాఖ-8, డి.ఆర్.డి.ఏ -1 సర్వే-8, మెడికల్ -6, ఏ.పి.ఎస్.పి.డి.సి.ఎల్ -1, ఎం.ఏ.యు.డి -7, వెల్ఫేర్ డిపార్ట్మెంట్ -1, ప్రొహిబిషన్ ఎక్సైజ్-1, విద్యా శాఖ -1, ఎంప్లాయిమెంట్ -3, ఏ.పి.ఎస్ ఆర్.టి.సి- 1, దేవాదాయ శాఖ -3, ట్రెజరీ - 1, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ -1, ఎన్.హెచ్ - 1, ఆర్. ఐ.ఓ -1, పశు సంవర్ధక శాఖ -3, ఇరిగేషన్ -2 వెరసి మొత్తం 157 వినతులు రావడం జరిగిందని అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా నాణ్యతగా, అర్థవంతంగా పరిష్కరించాలని గ్రీవెన్స్ కు హాజరయిన వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు.

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలుకు పోలీసులు టీటీడీ విజిలెన్స్ సిబ్బంది స్కౌట్స్, శ్రీవారి స్వచ్ఛంద సేవకులకు

సిపిఆర్‌పై అవగాహన సదస్సు: ఎస్పీ

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ఇటీవల కాలంలో శ్రీవారి దర్శనార్థం క్యూలైన్లో ఉన్న ఒక మహిళా భక్తురాలు గుండెపోటు తో కుప్ప కూలింది. అయితే సకాలంలో సి.పి.ఆర్. చేసేవారు లేక ఆ మహిళా భక్తురాలు శ్వాస విడిచారు. ఈ ఘటనపై తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ప్రత్యేక దృష్టి సారించి తిరుమలలో విధులు నిర్వర్తిస్తున్న ప్రతి ఒక్కరికి సిపిఆర్ చేయు విధానంపై అవగాహన కల్పించి, తిరుమలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదనే ముఖ్య ఉద్దేశంతో పోలీసు శాఖ, టిటిడి విజిలెన్సు, రెడ్ క్రాస్ వారి సమన్వయంతో ఈరోజు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని తిరుమల వైకుంఠం కాంప్లెక్స్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒక వ్యక్తి యొక్క గుండె కొట్టుకోవడం స్తంభించినప్పుడు లేదా ఊపిరితిత్తులు శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్ననప్పుడు వెంటనే, పక్కన ఉండే వారు దాన్ని మళ్ళీ కొట్టుకునేలా చేసే ఒక అత్యవసర ప్రక్రియను హృదయ శ్వాసకోశ పునరుజ్జీవన చర్య ఈ మధ్య కాలంలో గుండెపోటు కేసులు విపరీతంగా పెరిగిపోయాయి. చిన్న, పెద్ద అనే తేడా లేదు ఎలాంటి జబ్బులు లేకుండా ఆరోగ్యంగా ఉన్న వారు సైతం గుండెపోటు బారిన పడుతున్నారు. సడెన్ గా హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిపోతున్నారు. చికిత్స అందించడం ఏ మాత్రం ఆలస్యం అయినా ప్రాణాలు గాల్లో కలిసిపోతాయి. ఇలాంటి పరిస్థితుల్లో గుండెపోటు బాధితులను కాపాడేందుకు ఉన్న తక్షణ మార్గం సీపీఆర్. ఈ అత్యవసర చికిత్స ద్వారా బాధితుల ప్రాణాలను కాపాడేందుకు ఎక్కువగా అవకాశాలు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ సిపిఆర్ చేయు విధానాన్ని తెలుసుకుని తిరుమలలో ఏ సమయంలో అయినా భక్తులకు మంచి సేవలు అందించడానికి సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పిలుపునిచ్చారు.రెడ్ క్రాస్ డాక్టర్లు ఈ కార్యక్రమం ద్వారా తిరుమలలో పనిచేస్తున్న పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, స్కౌట్స్ అండ్ గైడ్స్, శ్రీవారి సేవకులు మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బందికి సిపిఆర్ ప్రథమ చికిత్స చేసే విధానాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, తిరుమల డి.ఎస్.పి విజయ్ శేఖర్, సిఐలు విజయ్ కుమార్ తిరుమల వన్ టౌన్, మురళీమోహన్రావు తిరుమల టూ టౌన్, హరి ప్రసాద్ తిరుమల ట్రాఫిక్, ఎస్ఐలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

తుమ్మలగుంటలో వైభవంగా
తమలపాకు వినాయకుని నిమజ్జనం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చిన్నారుల కేరింతల మధ్య తుమ్మలగుంటలో తమలపాకు వినాయకునికి ఘన వీడ్కోలు పలికారు. మూడు రోజుల పాటు ఘనమైన పూజలందుకున్న గణేశు డిని సోమవారం సాయంత్రం పూలతో అలంకరించిన వాహనంలో కనుల పండువలా ఊరేగించారు. దారిపొడవునా జనం నీరాజనం పట్టగా, ఓటేరు చెరువులో నిమజ్జనం చేశారు. 'పోయిరా గణపయ్యా పోయిరా' అంటూ సాగనంపారు.భక్తులతో చెవిరెడ్డి మమేకం..చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తమలపాకు వినాయకుని నిమజ్జనం ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షణ చేశారు.అంతకు ముందు స్వామి వారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి వేద పాఠశాల పిల్లలచేత మంత్ర పఠనం చేయించారు. అనంతరం గణనాథుని ప్రతిమను పూలతో అలంకరించిన వాహనంపై కొలువు దీర్చి ఊరేగింపుగా తీసుకుని వెళ్లారు. తమలపాకు వినాయకుని ఊరేగింపులో పాల్గొన్న భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కోలాహలంగా ఉట్లోత్సవం..తమలపాకు వినాయకుని నిమజ్జనంకు ముందు శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం ముందు కోలాహలంగా ఉట్లోత్సవం నిర్వహించారు. బాల వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్లోత్సవంలో గ్రామంలోని యువతతో పాటు వేద పాఠశాల పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉట్టి కొట్టడాబూిపోటీలుపడ్డారు. చివరకు ఉట్టికొట్టి చేతికి చిక్కిన కొబ్బరికాయను గణేశునికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అంతకు ముందు భక్తులు అందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ముక్కంటి సేవలో రవిశంకర్ గురూజీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని సోమవారం ప్రముఖ ఆధ్యాత్మిక గురువు రవిశంకర్ గురూజీ దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ వీఎస్ఎన్ మూర్తి ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ వీఎస్ఎన్ మూర్తి రవిశంకర్ గురూజీని శేష వస్త్రంతో సత్కరించారు. అదేవిధంగా జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు. వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున్ ప్రసాద్, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంటురోగాలు ప్రబలకుండా జాగ్రత్తలు చేపట్టండి :కమిషనర్

విశాలాంధ్ర-తిరుపతి : విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో ప్రజలకు అంటురోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులు, సిబ్బందికి ఆదేశించారు. విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో గత ఐదు రోజులుగా తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య ఆధ్వర్యంలో సహాయక చర్యలు చేపడుతున్న విషయం విధితమే. సోమవారం విజయవాడ 15 డివిజన్ లోని రామలింగేశ్వర్ కట్ట, రంజిత్ భార్గవ్ రోడ్, గాంధీ కాలనీ, ఈనాడు కాలనీ, శివశంకర్ రోడ్ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు, విద్యుత్ పునరుద్ధరణ పనులతో పాటు అన్ని ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లే కార్యక్రమం చేపట్టారు. పెద్దపెద్ద యంత్రాల ద్వారా నీరు తొలగించే పనులు చేస్తున్నారు. కమిషనర్ స్వయంగా బాధితుల ఇండ్ల వద్దకు వెళ్లి వారికి కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకుని కల్పిస్తున్నారు. వారికి కావాల్సిన మందులు పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సహాయక చర్యల్లో మున్సిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకటరామిరెడ్డి, ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ.లు సంజయ్ కుమార్, మహేష్, రాజు, నరేంద్ర, రవీంద్ర రెడ్డి, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

17న జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

విశాలాంధ్ర-తిరుపతి : పిల్లలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఎదగడం కోసం నులి పురుగుల నిర్మూలన కొరకు ఆల్బెండజోల్ చప్పరించే మాత్రలను తప్పనిసరిగా వాడాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్ పిల్లలు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఎదగడం కోసం నులి పురుగుల నిర్మూలన కొరకు ఆల్బెండజోల్ చప్పరించే మాత్రలను తప్పనిసరిగా వాడాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ సూచించారు. సోమవారం స్థానిక జిల్లా సచివాలయంలో జిల్లా కలెక్టర్ గారు వైద్య ఆరోగ్య శాఖ వారి నులిపురుగుల నిర్మూలన ఆవశ్యకత పై పోస్టర్ను ఆవిష్కరించి అధికారులకు పలు సూచనలు చేశారు. పిల్లలు నులిపురుగుల బారిన పడడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం , వారి ఎదుగుదల మీద తీవ్రమైన ప్రభావం చూపుతాయని దీనివల్ల పోషకాహార లోపం ఏర్పడుతుందని, అంతే కాకుండా రక్తహీనత ఆకలి లేకపోవడం అలసట కడుపునొప్పి వికారం, బరువు తగ్గడం వంటి అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని అన్నారు. ఇలాంటి పరిస్థితులను పిల్లలకు దూరం చేసి నులిపురుగులను నిర్మూలించి మంచి ఆరోగ్యంగా ఉండేందుకు ఆల్బెండజోల్ చప్పరించే మాత్రలు తప్పనిసరిగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. ప్రతి సంవత్సరం రెండు విడతలలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం జరుపుకుంటామని, మొదటి విడత పూర్తయిందని, సెప్టెంబర్ 17వ తేదీ నుంచి జరగనున్న 2వ విడత జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో 1 - 19 సంవత్సరముల మధ్య గల అన్ని అంగన్వాడి, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లోని పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేయాలని వైద్య సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. మాప్ అప్ సెప్టెంబర్ 25 న ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీహరి,ప్రోగ్రాం అధికారిణి ఆర్బీఎస్కే పద్మావతి, డిఈఓ శేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జయలక్ష్మి, డిసిహెచ్ఎస్ ఆనంద రావు, జిల్లా ఎపిడమాలజిస్ట్ లావణ్య పాల్గొన్నారు.

నేడు వేనాడు దర్గా గంధోత్సవం

వేలాదిగా తరలిరానున్న భక్తులు



విశాలాంధ్ర - తడ : ఆసియా ఖండంలోనే అతి పొడవైన బాబా సమాధి కలిగిన దర్గాగా వేనాడు దర్గా ప్రసిద్ధి చెందింది.. తిరుపతి జిల్లా తడ మండల పరిధిలోని వేనాడు దీవిలో వెలసి ఉన్న హజరత్ షేక్ దావూద్ షావలి అల్లా తాత దర్గా కొలువైయున్నది. సుమారు 144 అడుగుల వెడల్పు కలిగిన సమాధిని హిందూ ముస్లింలు పాల్గొని తమ మొక్కులు తీర్చుకుంటారు. 600 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ దర్గాలో మంగళవారం రాత్రి గంధ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. గందోత్సవ నిర్వహణకు గ్రామ నిర్వాహకులు చక చకా ఏర్పాట్లను చేస్తున్నారు. వేనాడు గ్రామంలోని దర్గాలో ప్రతి సంవత్సరం జరిగే గందోత్సవం హిందూ ముస్లింల స్నేహ భావానికి నిదర్శనం అని చెప్పవచ్చు. గందోత్చవ రోజు గ్రామ పెద్ద ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఊరేగింపుగా దర్గాకు గంధం చేరుతుంది. గంధంతో పాటు గ్రామ మహిళలు సారెను సమర్పిస్తుంటారు. ఊరేగింపుగా వచ్చిన గంధాన్ని గ్రామ పెద్ద తలపై ఉంచుకుని బాబా సమాధి చుట్టూ ప్రదక్షణ చేస్తారు. అనంతరం గ్రామం నుండి తెచ్చిన గంధాన్ని సమాధిపై లేపనం చేసి భక్తులకు అందజేస్తారు. ఈ గంద మహోత్సవాన్ని పురస్కరించుకొని దర్గా సమీపంలో భక్తుల సౌకర్యం కొరకు తాగునీరు, సేద తీరేందుకు వసతి షెడ్లు, వేనాడు వచ్చేందుకు రోడ్డు సౌకర్యం బస్సు నిలిపేందుకు విశాల ప్రదేశాల్ని నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ గందోత్సవానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో నుండి వేనాడు దర్గాకు ప్రత్యేక బస్సులు నడుస్తాయి